అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 19 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని జాజోనిబావి, మాన్యగూడ, పోల్కంపల్లి, నాగన్‌పల్లి, రాయపోల్, ముకునూరు, దండుమైలారం, నెర్రపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల హయాంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగలేదన్నారు. కానీ, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి రాయపోల్, ముకునూరు, దండుమైలారం గ్రామాల మీదుగా తూప్రాన్‌పేట విజయవాడ హైవేవరకు రోడ్డును విస్తరించటంతో పాటు నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాల మీదుగా అనాజ్‌పూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా స్వచ్ఛతకు మారుపేరుగా గ్రామాలు, పట్టణాలు నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ధరణిపోర్టల్ తీసేస్తామని, 3గంటల ఉచిత కరెంటు ఇస్తామంటున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. యువతీయువకులకు కొంగరకలాన్ సమీపంలో నిర్మాణ పనులు కొనసాగుతున్న ఫాక్స్‌కాన్ కంపెనీలో ఉద్యోగాలు ఇప్పించేందుకు తానే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇప్పించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా ప్రోత్సహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎంపీపీ కృపేశ్, వైస్‌ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు రవణమోని మల్లీశ్వరి జంగయ్య, చెరుకూరి ఆండాలు యాదగిరి, జ్యోతి రాజు, బల్వంత్‌రెడ్డి, ఎంపీటీసీలు అచ్చన శ్రీశైలం, జ్యోతి, చెరుకూరి మంగ రవీందర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాలుగౌడ్, దానయ్యగౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోల్కంపల్లిలో జరిగిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కిషన్‌రెడ్డి

గ్రామాల్లో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీఆర్ఎస్‌లో చేరిన అబ్దుల్లాపూర్‌మెట్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 19 : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మండల కేంద్రంలోని 70 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు తోర్పునూరి ధనంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ మేరకు ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోర్పునూరి ధనంజయ్యగౌడ్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. కారుగుర్తకు ఓటు వేసి, వేసి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

PUBLIC NOTICE

The General public at large are hereby informed that my client **M/s.REPCO HOME FINANCE LIMITED**, Patancheru Branch, Hyderabad are proposing to consider Housing Loan to the Applicants Sri Sunil Singh, S/o.Amar Singh, R/o.H.No.12-1-3, Seetha ram bagh, Chinna ratham, Asifnagar, Karwan, Hyderabad going to purchase the Property from Sri Rasala Sumanth Kumar, S/o.Rasala Anand Rao, Hyderabad, which is purchased by Doc.No.4897/2023, and applicant is intending to Mortgage schedule Property i.e., Plot No.24 East Part, admeasuring 100 Sq. Yards, equal to 83.61 Sq. Meters, in Survey NO.32 and 33, situated at Kuntloor Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, bounded as North: Plot No.39 ; South: 25' Wide Road; East: Plot No.25; West: Plot NO.24 West Part, in link to the above said property the Original link Sale Deed in favour of Mr.Nundu Siddha Reddy, S/o. Mahla Reddy vide Doc. No.11841/1994, Dt. 05.10.1994 not available and misplaced. If anybody is having any claim, right or title please call under signed within seven (7) days from the date of receipt of the notice, complaints and claims will not be entertained thereafter. And my client M/s. REPCO HOME FINANCE LIMITED, Patancheru Branch, Hyderabad as Mortgagee shall be Null/void and ineffective or else it is deemed that no person has any claim, interest or demand in the said property.

Sd/- **G MURALI MOHAN, Ch.Venkat**
Advocates Flat No. G-6, Vivekananda Towers Opp: Kanakadurga Temple Sumithra Nagar Vivekananda Nagar, Kukatpalli, Hyd.7993031568 &9866196909

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా గ్రామాల్లో తిరుగుతూ ఇంటింటికీ బీఆర్ఎస్ నేతల విస్తృత ప్రచారం

మంచిరెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

తుర్కయాంజాల్, నవంబర్ 19 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోమారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడలో కౌన్సిలర్ సిద్దాల్ల జ్యోతి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో రూ. 2931 కోట్లతో ఎమ్మెల్యే అభివృద్ధి పనులను చేపట్టారని అన్నారు. కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ రైతుబంధు సమితి మండల కన్వీనర్ కందాళ బలదేవరెడ్డి, హయత్‌నగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సానెం కృష్ణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు బిందు రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌బాబు, శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం : మండలంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగుతున్నది. మేడిపల్లి, చౌదర్‌పల్లి, అయ్యవారిగూడ, నల్లవెల్లి తదితర గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొరుగు రమేశ్, మండలి గోపాల్, జిల్లా రాములు పాల్గొన్నారు.

మైత్రికుటీర్‌లో జోరుగా ప్రచారం ..

పెద్దఅంబర్‌పేట : బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని పార్టీ నేత దండెం రాంరెడ్డి కోరారు. ఆదివారం ఉదయం పెద్దఅంబర్‌పేటలోని మైత్రికుటీర్‌లో నాయకులు కంచర్ల సత్యనారాయణరెడ్డి, దేశారం బాలకృష్ణగౌడ్, కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందని చెప్పారు. కార్యక్రమంలో ఎండీ సత్తార్, నగేశ్, అచ్యుత్ పాల్గొన్నారు. మర్రిపల్లి, ఆర్కే నగర్‌లో కౌన్సిలర్ పాశం అర్చన ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కుంట్లూరు రాజీవ్ గృహకల్పలో బీఆర్ఎస్ నాయకులు ప్రచార జోరు పెంచారు.

బీఆర్ఎస్ విజయానికి కలిసి రావాలి

ఇబ్రహీంపట్నంరూరల్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులై పనిచేయాలని ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్, వైస్‌ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు, మేటిల్ల గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి గెలిపించేందుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొహెడలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు దండెం రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా సమాచారమివ్వునది ఏమనగా నా క్లయింట్లు దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన భూముల కొనుగోలుకు సంబంధించి సదరు భూముల యజమానులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. భూముల వివరాలు మరియు యజమానుల పేర్లు షెడ్యూల్ నందు వివరించబడినవి. నా క్లయింట్లు పాక్షిక అమ్మక ప్రతిఫలాన్ని కూడా చెల్లించడం జరిగింది. ఒకవేళ ఎవరైనా వ్యక్తి షెడ్యూలు నందు వివరించబడిన భూముల నందు ఏదైనా హక్కు, వాటా, టైటిల్, క్లెయిమ్, స్వాధీనత లేదా ఏ రకమైన ఆసక్తిని కలిగి ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **ఏడు (7) రోజులలోగా** సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. **ఏడు (7) రోజుల** నిర్దిష్ట కాలవ్యవధిలోగా ఏ విధమైన క్లెయిమ్స్ రానిపక్షంలో ఏ వ్యక్తికి సదరు షెడ్యూలు భూముల నందు ఏ విధమైన హక్కు లేదా క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు నా క్లయింట్లు మొత్తం అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించి సేల్ డీడ్స్/AGPA వంటి అవసరమైన డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరుగుతుంది. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధమైన క్లెయిమ్స్ అంగీకరించబడవు.

షెడ్యూల్

సర్వే నెం.	విస్తీర్ణం ఎ-గుం.	గ్రామం & మండలం	యజమానుల పేరు
443/ఆ/1 444/ఆ1 471/ఆ1	ఎ.0-33 గుంటలు ఎ.0-10 గుంటలు ఎ.0-05 గుంటలు	చిన్నమంగళారం (గ్రామం) మెయినాబాద్ (మండలం) రంగారెడ్డి జిల్లా	**గడ్డమీది శ్రీహరి గౌడ్,** తండ్రి: జి. బలరాం గౌడ్, R/o. ఇం.నెం. 8-124, శ్రీనివాసనగర్ కాలని, రామచంద్రాపురం మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
443/ఇ/1 444/ఇ1 471/ఇ1	ఎ.0-36 గుంటలు ఎ.0-10 గుంటలు ఎ.0-04 గుంటలు	చిన్నమంగళారం (గ్రామం) మెయినాబాద్ (మండలం) రంగారెడ్డి జిల్లా	**గడ్డమీది అమరేంద్ర గౌడ్,** తండ్రి: జి. బలరాం గౌడ్, R/o. ఇం.నెం. 8-87, శ్రీనివాసనగర్ కాలని, రామచంద్రాపురం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
443/ఆ/1/1/1 444/ఆ1/1 471/ఆ1/1	ఎ.0-05 గుంటలు ఎ.0-05 గుంటలు ఎ.0-02 గుంటలు	చిన్నమంగళారం (గ్రామం) మెయినాబాద్ (మండలం) రంగారెడ్డి జిల్లా	**గడ్డమీది వినాయక్ గౌడ్,** తండ్రి: జి. నరేందర్ గౌడ్, R/o. # 12-1-1147, పాత మల్లేపల్లి, ఆసిఫ్‌నగర్, హుమయూన్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
443/ఆ/2 444/ఆ1/2 471/ఆ1/2	ఎ.0-32 గుంటలు ఎ.0-05 గుంటలు ఎ.0-03 గుంటలు	చిన్నమంగళారం (గ్రామం) మెయినాబాద్ (మండలం) రంగారెడ్డి జిల్లా	**గడ్డమీది వినోద్ గౌడ్,** తండ్రి: లేట్ జి. నరేందర్ గౌడ్, R/o. # 12-1-1147, పాత మల్లేపల్లి, ఆసిఫ్‌నగర్, నాంపల్లి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
443/ఈ/1/1 444/ఈ1 471/ఈ1	ఎ.0-36 గుంటలు ఎ.0-09 గుంటలు ఎ.0-05 గుంటలు	చిన్నమంగళారం (గ్రామం) మెయినాబాద్ (మండలం) రంగారెడ్డి జిల్లా	**గడ్డమీది మురళీధర్ గౌడ్,** తండ్రి: జి. బలరామ్ గౌడ్, R/o. చిన్నమంగళారం గ్రామం, మెయినాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

సం/- (V.మనోహర్ రావు), అడ్వకేట్
ప్లాట్ నెం. 399, రోడ్ నెం. 81, ఫేజ్-3, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500 033. **ఫోన్: 9346472367.**